# Official Spokesperson's response to media queries on the reported announcement of restoration of full ties between Saudi Arabia/UAE/Bahrain/Egypt with Qatar at the GCC Summit in Al-Ula, Saudi Arabia on 5 January 2021

January 06, 2021

# సౌదీ అరేబియాలోని అల్-ఉలాలో 5 జనవరి 2021న జీసీసీ సదస్సు సందర్భంగా ఖతార్‌తో సౌదీ అరేబియా / యూఏఈ / బహ్రెయిన్ / ఈజిప్ట్‌ల మధ్య పూర్తి స్థాయిలో సంబంధాలను పునరుద్ధరించినట్లు వెలువడిన ప్రకటనపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

జనవరి 06, 2021

**సౌదీ అరేబియాలోని అల్-ఉలాలో 5 జనవరి 2021న జరిగిన జీసీసీ సదస్సు సందర్భంగా ఖతార్‌తో సౌదీ అరేబియా/యూఏఈ/బహ్రెయిన్/ఈజిప్ట్‌ల మధ్య పూర్తి స్థాయిలో సంబంధాలను పునరుద్ధరించినట్లు వెలువడిన ప్రకటనపై మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అనురాగ్ శ్రీవాస్తవ ఈ విధంగా పేర్కొన్నారు:**

“కింగ్‌డమ్ ఆఫ్ సౌదీ అరేబియాలోని అల్-ఉలాలో తాజాగా ముగిసిన గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ) సదస్సు సందర్భంగా నెలకొన్న సానుకూల పరిణామాల గురించి తెలియజేసేందుకు మేము సంతోషం వ్యక్తం చేస్తున్నాం. ఈ ప్రాంతంలోని దేశాల మధ్య కుదిరిన సయోధ్య మరియు ఒప్పందాలను మేము స్వాగతిస్తున్నాం. మా విస్తరించిన పొరుగు ప్రాంతానికి చెందిన జీసీసీలోని అన్ని దేశాలతో భారత్‌కు అద్భుతమైన సంబంధాలు ఉన్నాయి, అలాగే తాజాగా చోటుచేసుకున్న సానుకూల పరిణామాలు ఈ ప్రాంతంలో శాంతి, ప్రగతి మరియు స్థిరత్వాన్ని మరింత పెంపొందించేందుకు తోడ్పడతాయని మేము భావిస్తున్నాం. మా ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం కోసం జీసీసీ దేశాలతో కలిసి పనిచేయడాన్ని మేము కొనసాగిస్తాం. అదేవిధంగా జీసీసీతో మా సంస్థాగత చర్చలు మరియు భాగస్వామ్యాన్ని మరింత పెంచుకోవడానికి మేము ఎదురుచూస్తున్నాం.”

**న్యూఢిల్లీ**
**జనవరి 06, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.